# త్రిల్!

మ్యారేజ్ అయి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా...ఓ ముద్దా...ముచ్చటా?-ఏదీ లేకుండా పోయింది. తనీడు ఫ్రెండ్సంతా ఇద్దరు ముగ్గురు పిల్లల్ని కనేశారు. హనీ మూన్లకు వెళ్లారు. చెట్టాపట్టాలేసుకుని పార్కుల వెంట తిరిగారు.

జంటగా సినిమాలకు... పబ్బులకూ వెళ్ళారు. తన బతుకేమో ఎండిన మోడులా ఇట్లా తెల్లారిపోతోంది. భర్తతో తనూ కాపురం చేస్తున్నట్టయితే.. ఎన్ని అనుభవాలు?.. ఎన్నెన్ని అనుభూతులు?... రాజీవ్ ఒడిలో వాలిపోయే రోజు ఎప్పుడు వస్తుందో?

లైఫ్‌పార్ట్‌నర్ ఒడిలో నయగారాలు పోతూ. బుగ్గగిల్లించుకుంటూ బెడ్‌మీద ఇద్దరూ ఏకమై దొర్లుతూ ఇద్దరూ ఏకమై...ఐస్‌క్రీమ్‌లా కరిగిపోవచ్చు.

తిట్టుకోవచ్చు... కొట్టుకోవచ్చు! ముద్దులాడుకోవచ్చు. మురిపాలాడుకోవచ్చు. పరిపరి విధాల వాపోతూ బాధని దిగమింగుకుంటూ లేని నవ్వు తెచ్చి పెట్టుకుని ఆశలు ఉడిగి..ఎండిన మోడులా ఇలా నిర్జీవంగా బతకాల్సి వస్తున్నందుకు తనను తాను నిందించుకోని క్షణమంటూ లేదు. రాజి మ్యారేజ్ లైఫ్ పట్ల ఏవేవో ఊహించుకుంది. తీయతీయని కలలు కన్నది. భర్తతో అలా వుండాలి. ఇలా ఉండాలనుకుంది. ఊహల్లో తేలిపోయింది.

ఇలా లాభం లేదు. మమ్మీ మీద తిరగబడాల్సిందే! అల్టీమేటం జారి చేయాల్సిందే... తప్పదు.

'అమ్మా! మహాతల్లీ... నువ్ పన్నెండేళ్లకే పెళ్లి చేసుకున్నావ్. పెద్ద మనిషి కాగానే 'ఝామ్'న కాపురాన్నికొచ్చి సరస సల్లాపాలతో డాడీ, నువ్వు ఎన్నో రాత్రిళ్లు, పగళ్ళు గడిపారు. ఆనందించారు. అనుభవించారు.

కాని నా గోడు నీకే మాత్రం పట్టదు. నన్ను చూడు పెళ్ళై నాలుగేళ్ళు కావస్తున్నా భర్త సాన్నిహిత్యానికి నోచుకోలేదు. వాడ వాడంతా కోడైకూసినా 'శోభనం' కార్యక్రమం ఏర్పాటు చేసి నన్ను నా మొగుడుతో కాపురానికి మాత్రం పంపవు. చూడు రాక్షసి..ఇంకా ఇలా ఏడిపించకు. నాకసలే ఒళ్లు మండుతోంది.

కోపమొచ్చిందంటే తల్లివని కూడా చూడకుండా నీ పీక పిసికి చంపేసి నా కసి తీర్చుకుంటాను... అని నోటికొచ్చి నట్టల్లా వాగాలనుకున్న రాజీకి నోరు పెగల్లేదు.

పోనీ... డాడీమీద ఒంటికాలిమీద లేచి అమీతుమీ తేల్చుకుంటే?... ఎస్! ఇదే సరైన రూటు...

'ఒరే డాడీ! నీకు నిజంగా బుద్ధీ జ్ఞానం లేదు. నాకు పెళ్ళి చేసి మొగుణ్ణి తెచ్చావ్.కానీ

ఏం లాభం... వాడు అదే నా మొగుడు... ఎక్కడో అమెరికాలో... నేనేమో ఇక్కడ. ఒకరినొకరం చూసుకోం... కల్సుకోం..ఏమీ చేసుకోం. నాకిదేమి ఖర్మరా డాడీ? ఫాదరూ... సిగ్గు విడిచి కన్న కూతురుననే వాస్తవాన్ని కాస్సేపు పక్కనుంచి నా మనసులో ఉన్నదాన్ని గురించి అడుగుతున్నాను.

నాకు శోభనం ఎప్పుడు ఏర్పాటుచేస్తావ్? ఇక తాళ లేను. ఇంకాడిలే చేశావనుకో... బెడ్‌రూమ్‌లో సీలింగ్ ఫాన్‌కి ఉరేసుకుని చస్తాను.

అండ్రస్టాండ్! నో! నిన్నేచంపేస్తాను. సినిమా ఫక్కీలో డైలాగులు మనసులో మననం చేసుకున్నదన్నమాటే గానీ..తీరా అడగబోయేసరికి గొంతులో వచ్చి వెలక్కాయ అడ్డుపడినట్టు అన్పించింది.

రాజీవ్‌తో కనీసం నెట్లోనయినా అతగాడి బొమ్మ చూస్తూ సరస సల్లాపాలలో ఓలలాడుదామనుకుంది రాజి "ఒరే అమెరికన్ డెవిల్! నీకు సంపాదనే కాని తాళి కట్టిన పెళ్ళాం అక్కర్లేదా? అసలేంటి నీ సంగతి?

ఎప్పుడూ తియతీయగా వుండే మామిడిపండులాంటి మాటలతో ఊరించటమేనా ఇండియాకొచ్చి నా ఒడిలో వాలిపోదామనే ఆలోచనైనా ఉందా. లేదా? చూడు.. నిన్ను మర్డర్ చేస్తాను... ఐ కిల్‌యు.. ఆ విధంగానైనాకసి తీర్చుకుంటాను... " అన్నది రాజి.

"ఏమిటా తొందర?" రాజీవ్ ప్రశ్న.

"తొందరేంటీ నా బొంద...నీ కోసం నిరీక్షిస్తూ ఇలాగే వుంటే. పళ్ళూడిపోయి తల ముగ్గుబుట్టై...శరీరం ముడతలుపడి నాకు అయుష్షు మూడుతుంది". అప్పటి వరకూ తనలో దాగివున్న కోపంతో రెచ్చిపోయింది.

"డోన్ట్ వర్రీ డార్లింగ్...వచ్చేస్తాగా" అని ఓ ఫోజిచ్చి కన్నుగీటాడు. ఆ సీను చూసిన రాజీకి కిక్ తలకెక్కినట్టు అన్పించింది. మనిషి పరవశంతో మెలికలు తిరిగింది. కోపం ఆవేశం... ఆగ్రహం.. చప్పచల్లారాయి".

భార్య 'పల్స్' తెలిసినవాడు కావటాన వెంటనే ఓ ఫ్లైయింగ్ కిస్ ఇచ్చేశాడు రాజీవ్.ఆ కిస్సు..మన్మథుడి బాణంలా నెట్లోంచి దూసుకొచ్చి రాజి గుండెను తాకింది. ఒళ్ళు ఒక్కసారిగా ఝల్లుమంది. తనువు పులకించంది. సిగ్గుతో ముఖాన్ని దోసిట్లో దాచుకుంది.

ఈ వేషాలకేం తక్కువలేదు అనుకుంది మనసులో. విరహబాధతో విలవిల్లాడిపోతూ తలపైకెత్తే క్షణంలో పవర్ కట్!. కరెంటు పోయింది.

★★★★★

శృంగార భంగిమలో విరహిణిలా రాజీభర్త రాజీవ్ ఒడిలో వాలిపోయి మధురమైన ఆలోచనల్లో లీనమై తన్మయత్వంతో కళ్ళుమూసుకుంది.

భర్త చేతివేళ్ళు తనశరీరాన్ని అన్నిచోటలతాకుతూంటే వీణ మీటుతున్నంత హ్యాపీగా వుంది.

భర్త అమెరికా నుండి వచ్చి తనను చుట్టేసుకున్నాడు. గిల్లుతున్నాడు. గిచ్చుతున్నాడు. శరీరమంతా తడిమేస్తున్నాడు. తనేమో మెలికలు తిరిగిపోతోంది.

ఈ నాలుగేళ్లుగా భర్త ఒడిలో ఇలాంటి అనుభూతులనుచవిచూడాలనే కలలు కన్నది. ఆరాటపడింది. నేటికి తన మధురమైనకల ఫలించింది.

కొండచిలువలా అమాంతం భర్తని చుట్టేసుకుంది.

"అబ్బా... ఊపిరాడటం లేదే రాజీ"

"పెళ్ళామంటే ఏమనుకున్నావ్?... మనది ధృతరాష్ట్ర కౌగిలి... గోలపెట్టినా వదిలేది లేదు"

"ఓసినీ ప్రేమ మండిపోనూ... నన్నొదలవే..నీకు పుణ్యముంటుంది.." బతిమిలాడాడు రాజీవ్.

"వదలను గాక వదల్ను! చచ్చినా వదలను. నా తడాకా చూపిస్తాను. "పెళ్ళామంటే ఏమనుకున్నావ్?...

"ఓసినీ సరసంపాడైపోను... నా ఒళ్ళంతా హూనమై పోతోంది... వదలవే..అబ్బా వదలవే..."

"ఈ మాత్రానికే లబలబలాడిపోతావేం? ఇంత మాత్రానికే అమెరికా నుండి రావడం దేనికి...' మీదపడి చుట్టేసుకుని ముద్దులతో ముంచెత్తుతోంది రాజి.

"ఇది మరీ బరితెగించి ప్రవర్తిస్తోందిరా దేవుడోయ్" గొణుక్కుంటూ గింజుకున్నాడు.

ఇక లాభం లేదనుకుని శక్తినంతా కూడదీసుకున్న రాజీవ్... ఇంగ్లీష్ పిక్చర్ మోడల్లో పెళ్ళాం పెదాలను తన పెదాలమధ్య ఇరికించాడు. ఫెవికాల్ పూసుకున్నట్టు ఇద్దరి పెదవులు అతుక్కుపోయాయ్.

తాను భర్త నుండి ఇలాంటి సరసాన్నే కోరుకుంది. ఇన్నేళ్ళకితనపై దయ కలిగింది.. అబ్బ.. ఎంత హాయిగా.. మధురంగా వుంది చుంబనం...' ఇంకా దగ్గరై ఇరువురి నడుమ గాలికూడా సోకటానికి వీల్లేనంతగా దగ్గరైనారు.

అది రాత్రివేళ.. పున్నమివెన్నెల ప్రకృతిలో పరచుకుంది. మంచం మీద పెల్లకిలా తను...తన మీదికి వంగి శరీరంలో వంపుసొంపుల్ని, ఎత్తుపల్లాలను తడమటంతో సిగ్గుతో పువ్వులా ముడుచుకు పోతోంది రాజీ.

ఎంతైనా మొగుడు రసికుడే! పక్కనే గల మల్లెపందిరి మీది నుండి వీచే గాలి మత్తెక్కిస్తోంది. లోతైన తన నాభిలో చిటికిన వేలు పెట్టి సుతారంగా తిప్పుతూ ముద్దుల మీద ముద్దులిస్తుంటే... ముద్దులోని మాధుర్యం ఇంత మధురంగానూ, అద్భుతంగానూ వుంటుందని ఎన్నడూ కనీసం ఊహించనైనా లేదు రాజి.

"అక్కా! పెరట్లో ఒక్కదానివే ఏం చేస్తున్నావే.." రాజి తమ్ముడు వడి వడిగా వస్తూ అడిగాడు.

"పానకంలో పుడుకలాగా కథ మంచి రసకందాయంలో ఉన్నప్పుడు నువ్వెందుకొచ్చావురా" తమ్ముణ్ణి తిట్టిపోసింది తన మూడ్ డిస్టర్బ్ అయినందుకు.

"ఎవరితో నువ్వు ఇంతసేపూ మాట్లాడుతోంది" చుట్టూచూస్తూ ఎవరూ ఆ చుట్టుపక్కల ఉన్నట్టు కనిపించక పోవడంతో అక్కయ్య రాజిని అడిగేడు తమ్ముడు.

"మీ బావగార్రా.." అంది.

"బావా!... ఏడీ... ఎక్కడా... అమెరికా నుంచి ఎప్పుడొచ్చాడే..కన్పించలేదేం" ఫక్కున నవ్వాడు.

తమ్ముడి మాటలకు విస్మయం చెంది తాను ఇంత వరకు ఊహాలోకంలో విహరిస్తున్నట్టు గ్రహించి సిగ్గుపడి, అరచేతులతో ముఖాన్ని దాచుకొంది రాజి.

★★★★★

మ్యారేజ్ డేకి తప్పకుండా వస్తానన్న భర్త ఇంకా రాలేదేంటాని వాకిట్లోకి ఇంట్లోకి కాలుగాలిన పిల్లిలా తిరుగుతోంది. రాజీవ్ తప్పక వస్తాడు. అమెరికా నుంచి తనకు మంచి ప్రజంటేషణ్ తెస్తాడు.

తలారా స్నానం చేసొచ్చిన రాజి తన బెడ్రూమ్‌లో వున్న డ్రెస్సింగ్ టేబుల్ ముందు నిలబడి పైట కొంగుని నోట్లో మునిపంటితో పట్టుకుని తొడుక్కున్న బ్రాసరీ హుక్కు పెట్టుకునే ప్రయత్నంలో భాగంగా రెండు చేతులూ వెనక్కి పెట్టి కుస్తీ పడుతోంది.

'ఛీ! బ్రాసరి ! సైజు మారిందో ఏమో పట్టి చావడం లేదు...' నొసలు చిట్లించి విసుక్కుంది రాజి.

తన బ్రాసరీ హుక్ ఎవరో అజ్ఞాత వ్యక్తి పెడుతున్నట్టనిపించింది.అది తప్పకుండా పురుషుడి స్పర్శే. ... ఆ వేళ్ళు తన వీపు భాగం సుతారంగా తాకడంతో వీణ మీటినట్లు... వెయ్యి వోల్టుల బల్బు కరెంటు షాక్ కొట్టినట్టు అన్పించింది.

"ఏయ్... ఎవర్రా నువ్వు? నా బెడ్రూమ్‌లోకి రావటానికి నా బ్రాసరి హుక్కు పెట్టి నన్ను తాకటానికి ఎన్ని గుండెల్రా నీకు? గిర్రున వెనుదిరిగి ఆవేశాన్ని ఆపుకొని నువ్వా రాక్షసుడా... వచ్చేంతసేపైంది..." భర్త గుండెపై తన్మయత్వంతో వాలిపోయింది.

ఆ తత్తరపాటులో బ్రా హుక్ ఊడి నేలమీద పడింది. కుచ్చెల్లయినా సరిగ్గా పెట్టుకోక పోవడంతో సిల్క్‌శారీ జారి ఒంటి నుండి విడిపోయి నేలమీద పడింది.

ఒంటిన లంగా తప్పించి పై ఎదమీద అచ్ఛాదనా లేదు. రాజి అందాన్ని... అవయవాల సొంపునిఆపాద మస్తకం కనులారా వీక్షించిన రాజీవ్... భార్యని బెడ్‌వైపు నడిపించాడు. అసలేం జరుగుతోందీ గమనించలేని అయోమయంలో ఉండిపోయింది రాజి.

ఇద్దరు బెడ్‌మీద తమ భావాలను పంచుకున్నారు. నవ్వుకున్నారు. వేడి నిట్టూర్పులు

విడిచారు.

"మైడియర్ రావణాసురా.. ఎప్పుడో వస్తానన్న నువ్వు ఇప్పుడా రావటం... అవునూ నేరుగా బెడ్‌రూమ్‌లో కొచ్చేశావేంటి.. నువ్వు రావడం ఇంట్లో ఎవ్వరూ చూడలేదు కదా" మత్తు లోంచి తెప్పరిల్లుకుంది రాజి. బెడ్ దిగి చీరె కట్టుకొని జాకెట్ వేసుకుంది కంగారు పడుతూ..

"గదిలో ఎవరే అమ్మాయ్...ఎవరితో మాట్లాడుతోంది..." తల్లి మేడ మెట్లెక్కొస్తూ స్వరం పెంచి అంది.

"మీ అల్లుడిగారితో మమ్మీ.." అంది.

అల్లుడా అని ఆశ్చర్యపోయిన రాజి తల్లి బెడ్‌రూమ్‌లో కొచ్చి నాలుగు వైపులా పరీక్షగా చూసింది.

వెంటనే పకపకా నవ్వి "అంతా నీ భ్రమే!.... నీకు మొగుడు పిచ్చి ఎక్కువైపోతోంది..." అంది.

"అవును భ్రమేషియానే! అంతా తన ఊహ! అయితే రాజీవ్ వచ్చాడనుకుని ఏవేవో ఊహించుకుని ప్రవర్తించానన్నమాట. తనెంత ఫూల్?...ఛ...

"పిచ్చిపిల్ల ... దిగులు... పడకు ... అల్లుడు త్వరలో వస్తాడు. రాగానే మీ శోభనం జరిపించేస్తాం.." రాజి తలనిమిరి తల్లి గదిలోంచి కిందికొచ్చేసింది.

★★★★★

భర్త అమెరికా నుంచి వచ్చి తన ముఖం చూడలేదని...తనతో సరదాగా సరసాలు అడలేదని..రాజి మనసు వేదనకు గురై నీరసంతో నిట్టూర్చింది.

తీరా... రాకరాక రాజీవ్ వచ్చి రెండు రోజులవుతున్నా భర్త ఎదుట పడటానికి బిడియపడుతోంది. రానప్పుడు అతని రాకకోసం.. సాన్నిహిత్యం కోసం... స్పర్శకోసం ఆరాటపడిన మనసు, తీరా వచ్చాక స్వతంత్రించి రాజీవ్‌తో ముచ్చట్లు చెప్పటానికి... బెరుకనిపిస్తోంది. రాజికి.

ఎందుకు భర్తని చూస్తే భయం? భర్తని చూసి కాదు. ఇంట్లో అమ్మా... నాన్న,, తమ్ముడు ఉండగా వారెవరైనా చూస్తారేమోననే జంకు! దట్సాల్!

తాను దూరం దూరంగా ఉండటం రాజీవ్‌ని బాధిస్తుందేమో, అతను చిన్నబుచ్చు కుంటాడేమో? తాను నిజంగా ఫూలే! భర్తకు దగ్గరైతే ఏం? అన్నీ ప్రశ్నలే....

"ఇందుకా నేను అంతందూరం నుంచి వచ్చి నీ ముందు వాలింది?" అని అననే అన్నాడు రాజీవ్. ఆ ప్రశ్నకి తన వద్ద ఏలాంటి జవాబు లేకపోయింది.

రాజీవ్ కొంటెగా తనవైపు చూస్తుంటే... తానేమో ఓర చూపులతో సరిపెట్టుకోక తప్పడం లేదు.

ఇలాగే తానుంటే రాజీవ్ కోపగించుకుని తిరిగి వెళ్ళి పోతాడేమో?... అప్పుడు తాను ఇన్నేళ్ళుగా కన్న కలలు కల్లలవుతాయ్. ఆ బాధ తట్టుకోలేదు.

"నీ మొగుడొచ్చాడే... కాస్తంత అతనితో చనువుగా వుంటూ ఏదో ఒకటి మాట్లాడుతూ దగ్గరవ్వు... అంటూ తల్లి ప్రోత్సాహాన్ని రాజి సద్వినియోగపరచుకోలేని బలహీనురాలయింది.

★★★★★

"అంగట్లో అన్నీ వున్నా... అల్లుడి నోట శని వుంది! ఏం చేస్తాను? జామపండు లాంటి నిన్ను ఎదరుగా వుంచుకుని జావగారిపోవాల్సి వస్తోంది" అని భర్త ఎవరూ దగ్గర్లో లేని క్షణంలో తన చెవిలో దగ్గరగా వచ్చి బాధతో అనినప్పుడు కూడా రాజీవ్‌కి తనను తాను అర్పించుకోలేని అశక్తురాలే అయింది రాజి.

రాజీని ఎట్లాగైనా తన కౌగిట్లో బంధించి ముద్దులతో ముంచెత్తాలనే మధురమైన క్షణాల కోసం ఆశగా ఓర్పుతో, విరహంతో నిరీక్షిస్తున్నాడు రాజీవ్.

తెల్లవారి పది గంటల సమయం.

ఇంట్లో మనుషులున్న సందడి కన్పించడం లేదు రాజీవ్‌కి. 'బావ మరిది ఫ్రెండ్స్‌తో ఆడుకోటానికి వీధిలో కెళ్లి వుంటాడు. బహుశా! అత్తమామలు పుణ్యం కోసం ఏ గుడికో, వనుందని పొలానికో వెళ్ళివుంటారు.

అంటే... ఇంట్లో ఇప్పుడు తనొక్కడే... మరి తన డార్లింగ్ రాజి ఏమైనట్టూ?" ఇల్లంతా కలియతిరిగాడు.

పెరట్లో ఉన్న బాత్‌రూమ్‌లో బక్కెట్ల చప్పుడు విన్పించడంతో 'అమ్మ నా పెళ్లామా? స్నానం చేస్తున్నావా? చిక్కావ్‌లే నా చేతికి. నేనంటే ఏమిటో తఢాకా చూపించే చక్కని అవకాశం నాకు చిక్కింది.

నిన్ను నలిపేస్తాను... నమిలేస్తాను.. పిసికేస్తాను... కొరుక్కుని తినేస్తాను... ఐస్‌ఫ్రూట్‌లా చప్పరించేస్తాను'

"మమ్మీ టవలు తెచ్చుకోవడం మర్చిపోయాను. కాస్త తెచ్చివ్వవూ?" బాత్‌రూమ్‌లో నుంచి రాజి కేక విన్పించే సరికి రొట్టె విరిగి నేతిలో పడ్డట్టయింది.

"మామ మహాశయుడు ఇన్నేళ్ళుగా శోభనం జరపకుండా ఏవేవో కుంటిసాకులు చెప్తున్నాడు. తన ఒళ్ళుమండిపోతూ వచ్చింది. ఇప్పుడు తనతాపం చల్లార్చుకునే శుభ సమయం ఆసన్నమైనది. రాజీనిముద్దుల ప్రవాహంలో ముంచెత్తాలి! ఆమె ఒంపుసొంపులను.. అందచందాలను చూస్తూ పిప్పిరమెంట్ బిళ్లలా చప్పరించెయ్యాలి'.

ఒక్క అంగలో ఇంట్లోకెళ్ళి టవలు తీసుకుని వేగంగా బాత్‌రూమ్ డోరు వద్దకు చేరుకున్నాడు రాజీవ్. 'లోపల గడియ పెట్టి వుందేమో? తను లోపలికి ప్రవేశించడం ఎలా?' టవల్ భుజాన వేసుకుని వచ్చి బాత్‌రూమ్ డోర్‌ను ఏమీ తెలియనట్టు మెల్లగా తోశాడు.

లోపల బోల్ట్‌వేసి లేదేమో మెల్లగా తలుపు తెరుచుకుంది. చప్పుడుకాకుండా పిల్లిలా అడుగులో అడుగు వేసుకుంటూ ముఖానికి సబ్బు రుద్దుకుంటున్న రాజీని నఖశిఖ పర్యంతం చూసి తనలో తాను మురిసిపోయాడు. పళ్ళు పులిసినట్టయింది. నరాలు జివ్వుమన్నయ్. మెల్లగా రాజి కళ్ళు తెరచి తల పక్కకు తిప్పి రాజీవ్‌ని చూసి కెవ్వున కేకపెట్టబోయి తమాయించుకుని, గడకఱ్ఱలాగ అలా నిలబడకపోతే కాస్త దగ్గరగా వచ్చి నావీపు రుద్దకూడదూ... నా చేతులకు వీపు అందడం లేదు అంది రాజీవ్‌తో. ఆ మాటకి ఎగిరి గంతేసి చిక్కిన సదవకాశాన్ని జారవిడిచుకోకూడదని బంగారు తాపడం చేసినట్టున్న రాజీ వీపును, సబ్బును ఆనందంగా చేతిలోకి తీసుకుని సుతారంగా రుద్దడం ప్రారంభించాడు.

రాజీవ్ చేతి రాపిడికి రాజి వంట్లో నరాలు 'జివ్... జివ్ మన్నాయ్'. "నువ్ నాకు నచ్చావురా మొగుడా! మొత్తానికి ఇన్నేళ్ళకి ధైర్యం చేశావ్. ఇక పండగే పండగ" భర్తని మీదికి లాక్కుని ముద్దాడేసింది రాజి. సోపు రుద్దుతూ ఒళ్ళంతా నిమురుతూ స్నానం చేయిస్తుంటే.. రాజీకి స్వర్గసుఖాన్ని అనుభవిస్తున్నట్టు ఉంది.

ఇన్నేళ్ళు ఊహల్లో విహరించిన తనకు ఇప్పుడు స్వర్గ సుఖం దగ్గరైనట్టు అన్పించింది. రాజీవ్ స్పర్శతో.

ఆ తన్మయత్వంలో స్వర్గసుఖాలను చవి చూస్తూ బాత్‌రూమ్‌లో కాలుజారి నేల మీద పడింది రాజీ.

"అయ్యో.. అమ్మో" అనేసి బాధతో మూలుగుతూ తన్మయత్వం నుండి తేరుకుని, బయటకొచ్చి...

చీర కట్టుకుంటూ 'ఏడీ నా మొగుడు మహాశయుడు-ఇదీ నా ఆలోచనేనా.. అంతాభ్రమేనా... నాన్సెన్స్! దిస్ ఈజ్ ఏ గ్రేట్ డిజప్పాయింట్‌మెంట్" అనుకుంటూ... తనను తాను తిట్టుకుంటూ బాత్‌రూమ్‌లో నుంచి బైటికొచ్చింది. ఎదురుగా తల్లి కన్పించింది.

"ఏమిటే... మళ్ళీ నీ మొగుడి గురించి మధురమైన కల కన్నావా?" అంది తల్లి తన ఊహ నిజమైనట్టయితే ఎంత త్రిల్లింగ్‌గా ఉండేదో? అని మరోసారి ఆ కలను తల్చుకుంటూ ఇంట్లోకి తుర్రుమంది రాజి.

-:(సమాప్తం):-

*(4-9-2009 'స్వాతి వీక్లీ'లో ప్రచురితం)*